



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 7 మే 2025




# పక్వానికి రాకముందే.. మార్కెట్‌కు..!

కార్బైడ్ వినియోగంతో పండిస్తున్న కాయలు తీపి తగ్గిన మామిడి

వేసవి వచ్చిందంటే చాలు పలువురు ఉమ్మడి మెదక్ జిల్లాలో మామిడికాయలు వైపు ఆసక్తిగా ఎదురు చూస్తారు. రాష్ట్రంలో ఉండే ప్రజలు దూరపు బంధువులు ఎవరైనా మెదక్ జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్నారా అని ఈ మామిడికాయల సీజన్లో ఆరా తీస్తారు. అయితే మెదక్ దీనికి విభిన్న పరిస్థితుల్లో మామిడి రైతులు కొట్టు మిట్టాడుతున్నారు. ఒక సంవత్సరం మామిడికాయలు బాగా పండితే మరొక సంవత్సరం కాయలు కాయక నష్టానికి కూడా గురి అవుతున్నారు. ఉన్న కాయలకు మామిడి రైతులు పక్వాని కి  రాకముందే కోసివేసి ఆ కాయలను కార్బైట్ వేసి మగ్గ పెట్టి బయట మార్కెట్లో విడుదల చేస్తున్నారు. ఈ రసాయనలో కాయలు పండించి మార్కెట్లో విక్రయించడం వలన అవి తిని పలువురు ప్రజలు తీవ్రస్వస్థకు గురవుతున్నారు.

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్

2 లో

# త్రీవంగ నష్టపోయిన రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాల లో గాలి వానతో కూడిన వడగండ్ల వర్షం రైతులకు కడగండ్లు మిగిల్చిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

2 లో

# యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం

- హోంగార్డ్స్  పోలీసు శాఖలో అంతర్గత భాగమే
- హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం
- పోలీస్ కమీషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సిపి అనురాధ  మంగళ వారం రోజున కమీషనర్ కార్యాలయంలో హోంగార్డులతో  ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు.

4 లో

# ‘విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం’

## న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య



సంగారెడ్డి,మేజర్ న్యూస్

4 లో

# పిల్లల చేతిలో మన దేశ భవిష్యత్తు దాగి ఉంది



- చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉంది
- తొలి ఒడి అమ్మ ఒడి. మలిఒడి అంగన్వాడి బడి
- అంగన్వాడి సెంటర్స్ లలో క్రమశిక్షణ  ఉన్నత విలువలు కలిగిన విద్య మీ సొంతం
- మంత్రి సీతక్క

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్

# పాకిస్తాన్ అక్రమ వలసదారులను గుర్తించాలి



**రామాయంపేట మేజర్ న్యూస్ :** పహాల్గం దాడి అనంతరం భారత దేశంలో ఉన్న ఇతర దేశశీయులు పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు నిజాంపేట మండలంలో ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిని ఇద్దరి పైన తగు చర్యలు తీసుకొని తీసుకోగలరని మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఫల్గామాలో హిందువులపై జరిగిన దాడి బాధాకరమన్నారు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ తీవ్రవాదులుఇండియాలో ఉండకూడదనిభారతీయ జనతా పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి భూత్ అధ్యక్షులు పోచయ్య మహేష్ సందీప్ సంతోష్ గౌడ్ అక్కల నవీన్ కుమార్,రామచంద్రం, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తీవంగ నష్టపోయిన రైతన్నలను రాష్ట ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక మేజర్ న్యూస్ :** నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాల లో గాలి వానతో కూడిన వడగండ్ల వర్షం రైతులకు కడగండ్లు మిగిల్చిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం గాలి వాన భీబత్సం తో పాటు వడగండ్ల వర్షం తో నియోజకవర్గం లోని గ్రామాల్లో వరి మొక్కజొన్న కూరగాయల మామిడి తోటలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పలువురికి చెందిన కోళ్ల ఫారం రేకులు ఇల్లు రేకుల షెడ్డుల రేకులు లేచి పోయాయని నిరుపేదలైన వారికి అపార నష్టం వాటిల్లిందాన్నారు. గాలి భీభత్సం వడగళ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపాధికన క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఏ మేరకు నష్టం జరిగిందో అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. అకాల వడగండ్ల వర్షం మూలంగా రైతులకు తీరని నష్టం వాటిల్లిందని రైతన్నలు అధైర్య పడొద్దని మీకు అండగా ఉంటానని తెలిపారు.

# నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటాం



జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆకస్మిక వర్షాలు గాలి వలన దెబ్బతిన్న పంటల వివరాలను త్వరగా సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం రోజున జిల్లా పరిధిలోని కొండపాక మండలంలోని వెలికట్ట గ్రామంలో అకాల వర్షం మరియు గాలి వాన వలన దెబ్బతిన్న వరిపొలం మరియు విశ్వనాథపల్లి రవీంద్రనగర్ లో కాయలు రాలిపోయిన మామిడి తోటలను రెవెన్యూ, ఉద్యానవన మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించచారు. ఎంత మేరకు వరిపంట, మామిడి తోటలకు నష్టం జరిగింది దీంతో రైతులకు ఆర్థికంగా ఎంత నష్టం జరుగుతుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయ క్షేత్రాలలో దెబ్బతిన్న పంటలను గుర్తించి వివరాలను అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులనుండి సేకరించిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపించి ప్రభుత్వం నుంచి త్వరగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, కొండపాక తహసిల్దార్ దిలీప్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు ఉన్నారు.

# రూ.20 లక్షలతో నిర్మించిన పార్క్‌కి తాళం ఆందోళనలో కాలనీ ప్రజలు




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ :** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని చాణిక్యపురి కాలనీవాసులకు విరామ వేళల సందడి అందించాలన్న లక్ష్యంతో రెండేళ్ల క్రితం నిర్మించిన పార్క్ ఇప్పుడు నిరుపయోగంగా మిగిలిపోయింది. దాదాపు రూ.20 లక్షల ఖర్చుతో నిర్మించిన ఈ పార్క్ కేవలం కొద్దిపాటి మౌలిక సదుపాయాల కొరతతోనే ఉపయోగంలోకి రాలేకపోతోంది.ప్రజలకు శ్వాస తీసుకునే స్థలంగా, పిల్లలకు ఆటలకోసం నిర్మించిన ఈ పార్క్ ప్రారంభంలో ఆశలు నూరిపోసినా... కాలక్రమేణా నిర్వీర్యమయ్యింది. సరైన సంరక్షణ లేక, చిన్నపాటి మరమ్మతులు చేయకపోవడంతో అధికారులు తాళం వేసి పక్కన పెట్టేశారు. అలా వదిలేయడంతో పార్క్ నెమ్మదిగా అడవిగా మారుతోంది. జంతువులు, పాములు కనిపించే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు."ఇంత ఖర్చు చేసి నిర్మించిన పార్క్‌ను ఇలా వదిలేయడం బాధాకరం. చిన్నపాటి పనులు చేస్తే వినియోగంలోకి తీసుకురావచ్చు. కానీ అధికారుల నిర్లక్ష్యమే సమస్య" అంటూ ఓ కాలనీవాసి వాపోయారు. మరికొందరు తమ పిల్లలకు ఆటల వేదిక లేకపోవడం బాధగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడం గమనార్హం. పార్కును తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని వారు మళ్లీ కోరుతున్నారు. కనీసం ఇప్పుడు అధికారులు స్పందించి పార్క్‌ను పునరుద్ధరించాలన్నదే వారి ఆశ.

# బొడ్రాయి పండుగకు డిసిసిబి డైరెక్టర్కు ఆహ్వానం



**ములుగు మేజర్ న్యూస్ :** జగదేవపూర్ మండలం అల్రాజుపేట గ్రామంలో జరగబోతున్న పోచమ్మ ఎల్లమ్మ అమ్మవార్ల ప్రతిష్టాపన బొడ్రాయి పండుగకు మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్ బాపు రెడ్డి హరితసేన గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు సినీ హీరో అనిల్ మొగిలి గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగుల రామచంద్ర రెడ్డి బలరాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేష్ చారి కర్రి రాజుగారు పండుగ కృష్ణ పండుగ వెంకట్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో



**రామాయంపేట మేజర్ న్యూస్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట, నార్లాపూర్ గ్రామలలోని వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, సందర్శించారు.రైతులకు ఆకస్మిక వర్షం సూచన ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండాటాపర్లను ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక,సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా ఎంపీడీవో కార్యాలయం తనిఖీ



**రేగోడు మేజర్ న్యూస్ :** మెదక్ జిల్లా జెడ్పిసిఓ ఎల్లయ్య ఆకస్మికంగా మంగళవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. జెడ్పిసిఓ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జడ్పి సీఓ తనకి చేస్తున్న సమయంలో ఎంపీడీవో ఎక్కడ అని విలేకరులు ప్రశ్నించగా ఎంపీడీవో గారికి పని ఉండడం వలన అరగంట లేటుగా వస్తారని నాకు సమాచారం ఇచ్చారని జెడ్పిసిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ రమేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అక్రమ షెడ్లు తొలగింపు

## కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో చర్యలు



**జిన్నారం మేజర్ న్యూస్ :** బొల్లారం పారిశ్రామిక వాడలోని అక్రమంగా ఏర్పాటు చేసిన వ్యాపార షెడ్లను మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో జెసిబి తో తొలగింపు చర్యలు చేపట్టారు.ఈ మేరకు పారిశ్రామికవాడలో అధికారులు పర్యటించి రోడ్డు పక్కన నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన షెడ్లను తీసివేసే క్రమంలో స్థానిక మహిళలు వాగ్వాదానికి దిగారు. అధికారులు వారిని హెచ్చరించి అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు తొలగించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కమిషనర్ సూచించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ ఎం.రవీందర్ రెడ్డి, ఎస్సై దశరథ్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రవి, నవీన్, దినేష్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :** సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామంలో మంగళవారం నాడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం చెరుకు, వరి, పత్తి, వివిధ రకాల పంట పొలాల గురించి వాటికి వెచ్చే సమస్యలని ఎలా నీవరించాలి, ఎలా పెట్టుబడి తగ్గించాలి అనే నేపథ్యంలో, బసవంతపూర్ చెరుకు పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త విజయ్ కుమార్, శాస్త్రవేత్త విజయలక్ష్మి, ఏడిఏ వెంకటలక్ష్మి, గణపతి షుగర్ ఫ్యాక్టరీ కేన్ జనరల్ మేనేజర్ కృష్ణ మోహన్, మండల ఏవో రమేష్, సమస్యలను ఎలా నీవరించాలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన సీడిసీ చైర్మన్ గడీల రాం రెడ్డి, అలాగే మండల పార్టీ అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, మరియు ఆత్మకూర్ క్లస్టర్ ఏఈఓ శ్రీదేవి, రైతులు మరియు ఆత్మకూర్ తాజా మాజీ సర్పంచ్ గంగన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, మిగతా మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం పరిశీలించిన డిఇఓ




**రామయంపేట మేజర్ న్యూస్ :** రామాయంపేట మండలంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని డిఇఓ రాధా కిషన్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు . ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులను, ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు తల్లిదండ్రులు సహకరించి విద్యార్థిని విద్యార్థులను శిక్షణ శిబిరానికి ప్రతిరోజు 8 గంటల నుంచి 11 గంటల వరకు పంపించాలని కోరారు వారికి శిక్షణ శిబిరంలో యోగ డ్రాయింగ్ పాటలు నేర్పించడం ఆటపాటలు ఆడించడం కథలు చెప్పడం జరుగుతుందని ప్రతిరోజు వారికీ స్నాక్స్ అందజేస్తున్నామని కావున తల్లిదండ్రులు అందరు కూడా ప్రతిరోజు పంపించి ఇచ్చిన సిబ్బంది విజయవంతం చేయాలని జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని విద్యార్థి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి కోరడం జరిగింది. ఈ శిక్షణా శిబిరము 15 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరము చాలా బాగా నిర్వహిస్తున్నారని డీఈఓ రాధా కిషన్ హర్షం వ్యక్తం చేశారు ఎంఈఓ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమా దేవి ప్రధానోపాధ్యాయులు నాగమణి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పి టి ఐ లు మల్లేశం, కవిత, యోగా మాస్టర్ మద్దెల భరత్, డ్రాయింగ్ టీచర్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# పోచమ్మ గల్లిలో నీటి సమస్య పరిష్కరం

**రేగోడు మేజర్ న్యూస్ :** సాంకేతిక లోపంతో మిషన్ భగీరథ నీళ్లు రాని సమయంలో మండల కేంద్రమైన రేగోడు లోని పోచమ్మ గల్లి కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీళ్ల సమస్యను కాలనీవాసులు మాజీ ఎంపిటిసి అనితారామ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తన సొంత డబ్బులతో బోర్ నుండి పైప్లైన్ వేసి గతంలో ప్రభుత్వము ఏర్పాటు చేసిన నీళ్ల ట్యాంకు కనెక్షన్ ఇచ్చి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. సొంత డబ్బులతో నేటి సమస్య తీర్చిన మాజీ ఎంపిటిసి కి కానీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.


మాజీ ఎంపీటీసీ అనిత రామగౌడ్

# ఈ నెల 8న దుబ్బాక పురపాలక సంఘం దుకాణాల వేలం

## దుబ్బాక పురపాలక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక మేజర్ న్యూస్ :** దుబ్బాక పురపాలక సంఘ పట్టణ ప్రజలకు వ్యాణిజ్య వ్యాపారస్తులకు తెలియ జేస్తూ దుబ్బాక పురపాలక సంఘ పరిధిలోని దుకాణాలను ఈ నెల 8న వేలం పాట వేయబడుతుందని పూర పాలక కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పోచమ్మ దేవాలయము వద్ద గల పురపాలక సంఘం దుకాణముల సముదాయములో షాప్ నం. 3 ఎస్.సి. షాపు నం. 4 స్వయం సహాయక గ్రూపులకు చెందిన షాప్ లకు అదేవిదంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో గల 6 వాణిజ్య దుకాణముల సముదాయంలో షాప్ నం. 8, 10, 12 జనరల్ షాప్ నం. 9 ఎస్.సి. షాప్ నం. 11 స్వయం సహాయక గ్రూపులు షాప్ నం. 13 ఎస్.టి. షాప్స్ లకు అదేవిదంగా రెండు పడక గదుల గృహముల వద్ద గల 4 వాణిజ్య దుకాణముల సముదాయములో షాప్ నం. 1 వికలాంగులు షాప్ నం. 5 జనరల్, షాప్ నం. 7 ఎస్.టి. షాప్ నం. 8 నాయిబ్రహ్మణ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటిలకు గత నెల 23న నిర్వహించిన బహిరంగ వేళములో ఎవరు పాల్గొన నందున తిరిగి ఇట్టి షాప్ లకు బహిరంగ వేళం వేయుటకు ప్రత్యేక అధికారి ఆమోదం తెలిపినారని మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ షాపులకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేళము ఈ నెల 8న ఉదయం: 11.00 గం. లకు వేళము వేయుటకు నిర్ణయించనైనది. ఈ బహిరంగ వేళము ధరఖాస్తు పారములు ఉదయం: 10.00 గం.లనుండి నేటి సాయంత్రం 5.00 గం. ల వరకు స్వీకరించబడునని తెలిపారు.

**వేలము నిభంధనలు :-**

1) పోచమ్మ గుడి వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 50,000/- కమీషనర్ పురపాలక సంఘం దుబ్బాక పేరున దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి వద్ద రెండు పడక గదుల వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 25,000/- కమీషనర్ పురపాలక సంఘం దుబ్బాక పేరున దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును 2).దరఖాస్తుతో పాటు 1) **నివాస ధృవికరణ పత్రం** లేదా రేషన్ కార్డు 2) రిజర్వేషన్ షాపునకు కుల ధృవీకరణ పత్రం వికలాంగుల సర్టిఫికేట్ స్వయం సహాయక గ్రూపుల వివరాలు జతపరచవలెను. 3). పోచమ్మ గుడి వద్ద గల షటర్ ఒక్కంటికి నెలకు రూ: 7,000/-, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద షేటర్ నకు రూ: 1500/-రెండు పడక గదుల గృహముల వద్ద రూ: 3000/- చొప్పున వేళం ప్రారంభ ధరగా నిర్ణయించనైనది. ఇతర వివరాలు కార్యాలయపనివేళలో తెలియజేయబడునన్నారు.

# పదో తరగతి విద్యార్థులను సన్మానించిన కాట దంపతులు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్ :** అమీన్ పూర్ గ్రామంలోని శ్రీ పద్మావతి హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఘనంగా సత్కరించారు విద్యార్థులను, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల పేరును ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని -వారు కోరారు, అలాగే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించి- అందరిని ఆప్యాయంగా పలకరించి- అందరిలో ఉండి అమ్మానాన్నలు మనల్ని ఇంత కష్టపడి చదివించినందుకు - తల్లిదండ్రులను గర్వంగా మీరు చూసుకోవాలని ఆయన కోరారు, 568 మార్కులతో బిందు స్కూల్ సెకండ్- అలాగే దివ్య, ప్రీతి, సాయిరాం, అత్యుత్తమ మార్కులు సాధించినందుకు విద్యార్థులను కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత.

**చేర్యాల మేజర్ న్యూస్ :** బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు కర్క తిరుపతిరెడ్డి గార్ల ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ పౌరసత్వం లేని పరిస్థితిలో అబద్ధపు పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది ఇది రాష్ట్ర భద్రతలకు ఉప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము ఈ విధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండడమే కాకుండా కొన్నిచోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది ఇది స్థానిక ప్రజల భద్రతకు సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి వారిని గుర్తించడంతోపాటు తగిన చర్యలు తీసుకోవాలని మా యొక్క డిమాండ్ గా చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు మన్నె సత్య వర్ధన్ ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట బాలరాజ్ ,ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు కురారం బాల నరసయ్య, మడికొండ శ్రీనివాస్ రావు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అప్పల బాబు,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి ,పంగ సిద్ది లింగం ,జూపల్లి కార్తీక్ రెడ్డి , భూత అధ్యక్షులు, బాల్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆవుల అజిత్ కుమార్, యాసరేణి శ్రీనివాస్ యాసరేణి గణేష్, గంధాల సత్యనారాయణ మరబోయిన మహేష్ ,పండుగ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం
7 మే 2025

# పక్వానికి రాకముందే మార్కెట్‌కు..!

## కార్బైడ్ వినియోగంతో పండిస్తున్న కాయలు తీపి తగ్గిన మామిడి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :** వేసవి వచ్చిందంటే చాలు పలువురు ఉమ్మడి మెదక్ జిల్లాలో మామిడికాయలు వైపు ఆసక్తిగా ఎదురు చూస్తారు. రాష్ట్రంలో ఉండే ప్రజలు దూరపు బంధువులు ఎవరైనా మెదక్ జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్నారా అని ఈ మామిడికాయల సీజన్లో ఆరా తీస్తారు. అయితే మెదక్ దీనికి విభిన్న పరిస్థితుల్లో మామిడి రైతులు కొట్టు మిట్టాడుతున్నారు. ఒక సంవత్సరం మామిడికాయలు బాగా పండితే మరొక సంవత్సరం కాయలు కాయక నష్టానికి కూడా గురి అవుతున్నారు. ఉన్న కాయలకు మామిడి రైతులు పక్వాని కి రాకముందే కోసివేసి ఆ కాయలను కార్బైట్ వేసి మగ్గ పెట్టి బయట మార్కెట్లో విడుదల చేస్తున్నారు. ఈ రసాయనలో కాయలు పండించి మార్కెట్లో విక్రయించడం వలన అవి తిని పలువురు ప్రజలు తీవ్రస్వస్థకు గురవుతున్నారు. గతంలో మామిడి రుచి తీపిగా ఉండి మధురాను భవంగా ఉండేది ప్రస్తుతం మగ్గ పెట్టిన కాయలు తినడం వల్ల మామిడి రుచే మారిపోతుంది. రుచి తగ్గడానికి దళారులు కొందరు రైతుల విపరీత ధోరణి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. హాయిగా ఉండే మామిడిని పండే వరకు చెట్లపై ఉంచకుండా ముందే కోసివేసి వీటిని సైతం సహజ సిద్ధంగా పండే వరకు ఉంచకుండా రసాయ నాలను ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా మామిడి రైతులు చేయడం వలన మామిడి రుచి నాణ్యతలో తేడాలు వస్తున్నాయని అధికారులు తెలుపుతున్నారు ఉమ్మడి మెదక్ నియోజవర్గంలో మామిడి సాగు ఉంది కృతిమంగా పండించిన మామిడి పండ్లు సహజంగా చెట్లపై పడిన పండ్ల మాదిరి తీపి రాదు. కార్బైడ్ వంటి రసాయనాలు వాడకం వల్ల చక్కెర స్థాయిలు సరిగా అభివృద్ధి చెందవు విటమిన్లు తగ్గుతాయి ఇవి తక్షణ మార్కెటు లాభాలు ఇచ్చినప్పటికీ దీర్ఘకాలం గా ఆరోగ్యం పర్యావరణం ఆర్థిక వ్యవస్థ పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. మార్కెట్లో ధరల దృష్ట్యా మామిడికాయలు పక్వానికి రాకముందే రైతులు కోసేస్తున్నారని కొన్నిసార్లు గాలి వానలకు కొత్త సమయానికి ముందే రాలిపోతున్నాయని వీటిని మగ్గపెట్టి మార్కెట్ కి రైతులు విడుదల చేస్తున్నారని అధికారులుతెలిపారు. దీనివల్ల రుచి లేకుండా మార్కెట్లో మామిడికాయలు వస్తున్నాయని పేర్కొన్నారు.

# శ్రీ రేణుకా మాత ఆశీస్సులు ఉండాలి

## గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుంది



**గజ్వేల్ మేజర్ న్యూస్ :** డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి ప్రతి ఒక్కరిపై శ్రీ రేణుకా మాత అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరం కాగా, గ్రామదేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని స్పష్టం చేశారు. పండగ పర్వదినాలలో గ్రామీణ ప్రాంత ఆలయాల వద్ద ఆధ్యాత్మిక భావన వెల్లువిరుస్తుందని, పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కాగా ఆలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రాంతం పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధిగా నిలిచిందని వివరించారు. కాగా మొదటగా స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు.

# భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరైతు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మంగళవారం గోపాల్ పేట్ మండలంలోని మున్ననూర్ తాడిపర్తి గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ తనిఖీ చేశారు. భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు.

# పాలన చేతకాని ముఖ్యమంత్రితో రాష్ట్రం ముందుకు వెళ్లేనా..

- ఆర్థికంగా రాష్ట్రం దివాలా తీసింది...
- అధిష్టానం ముఖ్యమంత్రి మార్పుపై ఆలోచించండి
- మెదక్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :** పాలన చేతగాని ముఖ్యమంత్రితో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి మార్పుపై ఆలోచించాలని మెదక్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీసింది ఎక్కడ నయా పైసా నమ్మడం లేదు నన్ను ఏం చేయమంటారు రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలతో రాష్ట్రం అయోమయంలో ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు చేతులెత్తేసిన సిపాయిలా ఉంది. దేశంలో అనేక రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఏ ముఖ్యమంత్రి కూడా మా రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పడం లేదు తెలంగాణ ముఖ్యమంత్రి కి పాలన చేతకాక సంపద సృష్టించలేక ఆయన మాట్లాడిన మాటలు ఉద్యోగస్తులకు ప్రజలకు మధ్య విభేదాలు తెచ్చే విధంగా ఉన్నాయి. కెసిఆర్ పాలనలో నోట్ల రద్దు రెండు సంవత్సరాలు కరోనాతో ప్రపంచమే కొట్టుమిట్టాడుతూ నయా పైసా పుట్టని అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నప్పటికీ ఆయన తెలివితేటలతో సంపదను సృష్టించి ఏ ఒక్క స్కీం కూడా ఆపకుండా రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థాయిలో నడిపించిన ఘనత కేసిఆర్ గారిది సంపదను సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం కెసిఆర్ గారి కన్నా గొప్ప పాలనమేం చేస్తామన్న ప్రగల్బాలు పలికిన ఈ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పుకున్నాడులి 16 నెల నుండి స్థానిక సంస్థల ఎన్నికలు చేయకపోవడం ఆరు నెలలుగా మున్సిపల్ ఎన్నికలు చేయకపోవడం ఆయన గొప్పలు చెప్పుకునే పథకాలలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇప్పటివరకు ఒక్కటి కూడా ఇవ్వకపోవడం రుణమాఫీ రైతుబంధు ఎగ్గొట్టడం ఉద్యోగస్తుల జీతభత్యాలపై ఆయన నోటి దురుసును ప్రదర్శించడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పకనే చెప్పడం పాలన చేతకాక సంపద సృష్టించలేక పాలించడం నాకు రాదు కేవలం నోటి మాటలతో తిట్ల పురాణాలతో రాష్ట్రాన్ని నడపాలనుకున్న ముఖ్యమంత్రి మీకు చేతకాదు అనే సంగతి తెలిసిపోయింది ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతు అభివృద్ధి మరో 10 సంవత్సరాలు వెనక్కి పోతుంది తక్షణమే కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి తొలగించడం విషయంలో ఆలోచించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం





- హోంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే
- హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం
- పోలీస్ కమీషనర్ అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :** యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సిపి అనురాధ మంగళ వారం రోజున కమీషనర్ కార్యాలయంలో హోంగార్డులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు. హోంగార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్లతో జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ పరంగా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అన్నారు.ఎవరు కూడా విధులకు చెప్పకుండా ఆబ్సెంట్/ గైర్హాజర్ కావద్దని సూచించారు. ఒకరికొకరు మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలనీ, ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతిరోజు వాకింగ్ రన్నింగ్ స్విమ్మింగ్ యోగ మెడిటేషన్ ఏదో ఒకటి తప్పకుండా చేయాలన్నారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలుగుతామని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఆల్కహాల్ వాటికి బానిసలు కావద్దని సూచించారు, విధినిర్వహణ కుటుంబాన్ని సమభాగాలలో చూడాలని తెలిపారు, ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సివిల్ వివాదాలలో తల దూర్చవద్దన్నారు, మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు, వచ్చే జీతం లో కొన్ని డబ్బులు భవిష్యత్తు అవసరాల గురించి పొదుపు చేసుకోవాలని తెలిపారు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్ లేని హోంగార్డ్స్ వెంటనే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, , ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు , సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని చెప్పారు. ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని తెలిపారు. అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. క్రమశిక్షణ తప్పితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, కార్తీక్, విష్ణు ప్రసాద్ ఆర్ఎస్ఐలు బాలకృష్ణ, రంజిత్, సాయి చరణ్, హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

- క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామసభల్లోనే పరిష్కారం
- ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలి
- ఆర్డిఓ రవీందర్ రెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు



**కొండాపూర్ మెజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించింది. ఏ ఒక్క భూ యజమానికి ఇబ్బంది కలగకుండా భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం మొత్తం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మండలంలో పర్యటించి గ్రామసభలు నిర్వహించి అక్కడే పరిష్కరిస్తున్నామని ఆర్డిఓ రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గిర్మాపూర్. గారకుర్తి గ్రామాలలో భూభారతి గ్రామసభలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికి సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న కావలసిన జిరాక్స్ పత్రాలను దరఖాస్తుకు జత చేసి గ్రామసభ వద్దకు తీసుకువచ్చి అధికారులకు అందజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నెల రోజుల్లో భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామ సభలోని ఉంటారు కాబట్టి భూ సమస్యలు ఉన్న అందరూ గ్రామసభలకు వచ్చి సమస్యలను పరిష్కరించుకునేందుకు తప్పనిసరి హాజరు కావాలన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్. ఎంపీడీవో శ్రీనివాస్. ఉప తాసిల్దార్ మంత్రి ప్రదీప్. ఆర్ ఐ రాజు. కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి. జయ రాములు. రైతులు ప్రతాప్. రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు. అధికారులు పాల్గొన్నారు



# ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంప్ విజయవంతం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్



**గజ్వేల్ మేజర్ న్యూస్ :** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎలగందుల కృష్ణ హాజరయ్యారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, మానవతా విలువలను,నైతిక విలువలను పెంపొందించడమే సమ్మర్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తాజా మాజీ ఎంపీటీసీ నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల సంఖ్య పెంపొందించుకోవడం కోసం నేను పూర్తి సహకారం అందిస్తాను అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ క్యాంపు ద్వారా అందమైన చేతిరాత, స్పోకెన్ ఇంగ్లీష్, ఓరిగామి, శ్లోకాలు, డ్రాయింగ్, యోగా, ఆటపాటలు నేర్చుకోవడం జరిగింది చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను మరియు ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని ఎంఈఓ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు లింగం, టిపిటిఎఫ్ నాయకులు విద్యాసాగర్, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, చైర్మన్ కళ్యాణి, రేణుక, ఉపాధ్యాయులు రెహలా కల్పనా, సాధన, రమ, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో భూ సర్వే పరిశీలన



**కామారెడ్డి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం నల్లమడుగు, ముంబాజీపేట గ్రామాలల్లో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం లింగంపేట్ మండలం భవానీపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ సందర్శించి, కొనుగోళ్ల వివరాలు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ‘విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం’

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

**సంగారెడ్డి,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బాలసదనంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “బాలికలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తోంది. ఎలాంటి అన్యాయాన్ని ఎదుర్కొన్నా వెనక్కి తగ్గకుండా చట్ట సహాయం కోరాలి. చదువుతోనే తమ భవిష్యత్తును నిర్మించుకోవచ్చు,” అని సూచించారు.సదస్సులో బాలసదన సిబ్బంది పాల్గొని విద్యార్థులకు చట్ట సంబంధిత అంశాలపై కీలక సమాచారం అందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థుల్లో చట్టాలపై చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## కనిపించకుండా పోయిన మేఘావత్ కుమార్ దొరికినాడు.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్ :** రేగోడు మండలం, పెద్దతండ, మేఘావత్ లక్ష్మి భర్త రవి గారల కుమారుడు ,మెగావత్ కుమార్ 15 సంవత్సరాలు తేదీ 30బి3 -25 నాడు హాస్టల్ నుంచి తప్పిపోయినట్లు 04-04- 25 నాడు వట్టిపల్లి పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినారు. దేవనూరుహాస్టల్ నుండి వెళ్లిపోయి, ఇంటికి రాలేదు. వట్టిపల్లి పోలీస్ లు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేయగా! హైదరాబాద్ మెహేంది పట్నంలో ఉన్నట్లు తేలింది .ఈరోజు హైదరాబాద్ నుండి తీసుకొని వచ్చి విచారించగా !అతనికి చదువుకోవడం ఇష్టం లేక నే హాస్టల్ నుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రి సమక్షంలో తెలిపినాడు. వట్పల్లి ఎస్సై బాలుని వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించినారు. ఇట్టి విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని , ఎస్సై తెలిపినారు.

# మైలాన్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

- నాలుగవ అంతస్తులో ప్రమాదం
- తప్పిన ప్రాణ నష్టం
- పారిశ్రామికవాడలో ఘటన



**జిన్నారం మేజర్ న్యూస్ :** జిన్నారం మండలం బొల్లారంలోని మైలాన్ పరిశ్రమ 4వ అంతస్తులో మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో అప్రమత్తమైన పరిశ్రమ యాజమాన్యం అగ్నిమాపక పరికరాలతో మంటలను వెంటనే అదుపులోకి తీసుకువచ్చారు. కార్మికులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించ లేదని పరికరాలు కాలిపోయి ఆస్తి నష్టం జరిగిందన్నారు. యాజమాన్యం తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారని బొల్లారం సీఐ ఎం.రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షుడిగా తిరుపతి రెడ్డి



**గజ్వేల్ మేజర్ న్యూస్ :** బీజేపీ వర్గల్ మండల నూతన అధ్యక్షుడుగా బొల్లిపల్లి తిరుపతి రెడ్డిని నియమిస్తూ జిల్లా అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లాలో 14 మండలాలకు నూతన అధ్యక్షులను పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వర్గల్ మండల బిజెపి అధ్యక్షుడు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని ప్రకటించినందుకు జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వర్గల్ మండల కేంద్రంలో బిజెపి మరింత బలపడేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరీ శంకర్, ఐటీ సెల్ నాయకులు వెంకటరమణ, నేతలు సింగం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి
## బొల్లారంలో అఖిలపక్ష, కార్మిక సంఘాల నాయకులతో సమావేశం



**జిన్నారం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ తీరు నిరసనగా ఈనెల 20'వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బొల్లారంలో అఖిలపక్ష నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా బిజెపి పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న తదితర డిమాండ్లతో ఈ నెల 20'న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మోడీ పాలనలో కార్మిక రంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని లేబర్ కోర్స్ వల్ల కార్మికులు హక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోల్కూరి నరసింహారెడ్డి, అఖిలపక్ష నాయకులు, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, రాజయ్య, లకన్ సింగ్, శ్రీనివాస్, పలు పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందిలి

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి




**సిద్దిపేట:మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షంతో పూర్తిగా తడిసిపోయిందని సెలెక్ట్ అయిన ప్రతి ధాన్యం కుప్పను ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వమే తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేట మార్కెట్ యాడ్ లో గత రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు పరిశీలించారు.అనంతరం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట మార్కెట్ యార్డులో రైతులు దోపిడీకి గురవుతున్నారని 40 కిలోల సంచికి ఎనిమిది రూపాయల హమాలీ తీసుకోవాల్సి ఉండగా పది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఇంత జరుగుతున్నా కూడా ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న మార్కెట్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. వరి పంటనే దండగ అన్న విధంగా గత ప్రభుత్వం పరిపాలిస్తే ధాన్యానికి మద్దతు ధర కల్పించి సన్న వడ్లకు బోనస్ కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తమ ఆక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు.రైతు లేనిదే రాజ్యం లేదనే నినాదంతో రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తడిసిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి,రాజు,నరేష్,

# పైకప్పు కొట్టుకుపోవడం బాధాకరం

## ఏఎంసీ చైర్మన్ బోయ నిర్మల జయరాజ్



**కోహెడ మేజర్ న్యూస్ :** పైకప్పు కొట్టుకుపోవడం బాధాకరం గ్రామంలో సోమవారం సాయంత్రం అకాల వర్షానికి తోడు వచ్చిన గాలి దుమారానికి మండల కేంద్రంలోని చర్చి పై కప్పు రేకులు లేచిపోయాయి. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిదుమారానికి చర్చి పైకప్పు కొట్టుకుపోవడం బాధాకరమని పాస్టర్లను పరామర్శించారు.వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ గారు, పాస్టర్ కి రూ.5,000/- లు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, వేల్పుల వెంకటస్వామి, వెన్నె రాజు, దొమ్మట జగన్ రెడ్డి,బంజల బాలకిషన్,గాజుల వెంకటేశ్వర్లు,మహేందర్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ కు మద్దతు తెలుపుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి బీజేపీ శ్రేణులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ :** పాకిస్థాన్ మద్దతుతో గత ఏప్రిల్ నెలలో కాశ్మీర్ లోని పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై మతం అడిగి మరీ కాల్చి చంపిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకునేందుకు యుద్ధప్రాతిపదికన ఒక్కో రకంగా ముందుకు పోతున్న కేంద్రప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల భారతదేశం లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీయులను, ఉగ్రవాదులకుప్రతేకంగా,పరోక్షంగా మద్దతు తెలుపుతున్న వారు దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించడంతో వారిని త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నాడు పోలీసులకు వినతిపత్రం అందించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చి చంపి 26మందిని బలిగొనడం హేయమైన చర్య అని,ఈ సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ సంఘటనతో ప్రపంచ దేశాలన్నీ భారతదేశంకు మద్దతు తెలుపుతూ,ఉగ్రవాదం అంతం కొరకు పాకిస్థాన్ ను అన్ని విధాలుగా దెబ్బ కొట్టేందుకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలపై పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేయడం, యుద్ధం వస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగిందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోడూరి నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ సందీప్ గౌడ్, నల్లంపల్లి మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, బీజెవైయం ప్రెసిడెంట్ సిహెచ్.శ్రీకాంత్,బీజెవైయం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, బీజెవైయం జనరల్ సెక్రెటరీ బి.రాము మరియు వెంకట్, విఠల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సై పై దాడి...

## దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ :** నాటు సారాయి తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలకు వెళ్లిన ఎక్సైజ్ ఎస్సై పై ఓ వ్యక్తి దాడి చేసి గాయపరిచిన సంఘటన దూల్మిట్ట మండలంలోని దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలోని చెలిమె తండాలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల ఎక్సైజ్ ఎస్సై గుగులోతు సువర్ణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చలిమె తండాలో నాటు సారా విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ ఫరీద్ కానిస్టేబుల్ రవి శ్రీలత నరసింహులు లను వెంటబెట్టుకొని ప్రభుత్వ వాహనంలో తనిఖీలకు వెళ్లినట్లు తెలిపారు. తండాకు చెందిన పిర్యా ఇంట్లో తనిఖీలు నిర్వహిస్తుండగా పక్క ఇంట్లో ఉన్న మూడత్ సంతోష్ అనే వ్యక్తి ఎక్సైజ్ ఎస్సై సిబ్బందిని ఇష్టానురితిన దుర్భాషలాడుతూ పక్కన ఉన్న రాయిని తీసుకొని పైకి వచ్చినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు అతనిని ఆపేందుకు ప్రయత్నించగా తిరిగి ఇటుకతో విసిరి కొట్టగా ఎక్సైజ్ ఎస్సై సువర్ణ ఎడమ చేతికి గాయమైనట్లు తెలిపారు.

# గ్రామాలలో త్రాగు నీటి కి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి

- ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తూ సమృద్ధిగా త్రాగు నీటి సరఫరా చేయాలనీ ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం చిలిపి చెడు మండలం చిట్కుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్వే మరియు గ్రామాలలో మంచినీటి ఎద్దడి సంబంధిత వాటిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా ఇందిరమ్మ గృహ సర్వేపై లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంచాలకులు సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని , నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**- కొనుగోలు కేంద్రాల పరిశీలనలో**
**- డిఆర్ఓ ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు**



**మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. చేగుంట మండలంలోని ఫ్యాక్స్ , ఐకెపి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు పరిశీలించారు. ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సదస్సు లతో భూసమస్య ల పైన అవగాహన

## భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు



**మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా..రెవెన్యూ సదస్సుల నిర్వహణకు.. పైలెట్ ప్రాజెక్టుగా చిలిపిచేడ్ మండలం ఎంపికైన విషయం విధితమే ఈ నేపథ్యంలో మంగళవారం చిల్పిచేడ్ మండలం. బండ పోతుగల్ లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరునుఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ తో కలిసి లికలెక్టర్ లి స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు.ఈ సదస్సు ల ద్వారా రెవిన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూ సమస్య లు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో జూన్ మొదటి వారం లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అసమర్థత కు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తన అసమర్థతకు నిదర్శనమని బి ఆర్ ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరిపాలన చేతకాకని సీఎం రేవంత్ రెడ్డి పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ పరువు ప్రతిష్టలను దేశ ప్రజల ముందు అబ్బాస్ పాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అధోగతికి తీసుకెళ్లారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో గద్దెనెక్కి నేడు చేతకాని మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసలు రూపాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని కెసిఆర్ పరిపాలన ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, చొప్పరి సాగర్, నాంపల్లి చంద్రశేఖర్, నాచగోని వెంకట్ గౌడ్, తాళ్లపల్లి బిక్షపతి, ఇమ్మడి సంజీవరెడ్డి, రాగుల సంపత్, దేవనూరి దేవదాస్, దాసరి పురుషోత్తం, రాములు, నారదాసు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం



**మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్ :** మద్దూర్ దూల్మిట్ట మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి అపారనష్ట వాటిల్లింది. ఈదురు గాలులకు రోడ్లపై చెట్లు విరిగి పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వివిధ గ్రామాలలో విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో విద్యుత్ అంతరాయం కలిగింది. దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం, మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యం పై కప్పిన టార్పాలిన్ కవర్లు కొట్టుకుపోయి వరి ధాన్యం కాస్త తడిసి ముద్దయ్యి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన వరి ధాన్యం తూకం వేసే సమయంలో కురిసిన అకాల వర్షానికి పలువురి రైతుల వరి ధాన్యం వర్షపు నీటి ప్రవాహానికి పక్కనే ఉన్న చెరువులోకి కొట్టుకుపోయింది. దీంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటలు ఇటీవల కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికొచ్చిన వరి ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# రిజర్వాయర్ కోసం సేకరించిన వ్యవసాయ భూములను తిరిగి ఇవ్వాలి!



**కోహెడ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ను కలసిన రాంచంద్రపూర్ గ్రామస్థులు తోటపల్లి సాగు నీటి రిజర్వాయర్ కోసం సేకరించిన వ్యవసాయ భూములను తిరిగి ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలవగా వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మీ యొక్క సమస్యను మంత్రి దృస్టీకి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్యను పరిష్కరిస్తానని హామీ యిచ్చారు.గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వడ గళ్ల వాన భారీ గాలలకు నష్ట పోయిన కరెంట్.ఇండ్లు.పంట తోటలా రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కోరగా అధికారుల నుండి నివేదిక తెప్పించుకొని నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆధుకుంటామని హామీ ఇచ్చారు.వీరిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బస్వారాజ్ శంకర్.బినవేణి రామస్వామి. బినవేణి ఐలయ్య. బొబ్బల మహేందర్ రెడ్డి. బినవేణి రామస్వామి. బినవేణి లక్ష్మణ్ లు.బొబ్బల దామోదర్ రెడ్డి. భారతవ్వ. కనకవ్వ.రమేష్. సీను.నరేందర్ రెడ్డి.సుధాకర్.హరీష్ మురారీ. శ్రీకాంత్ మరియు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల రాజు రైతులు పాల్గొన్నారు

# ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు.



**చేర్యాల మేజర్ న్యూస్ :** నిందితుల వద్ద నుండి 76,400/- సీజ్ చేయడం జరిగింది నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిల్ స్వాధీనం

**నిందితుల వివరాలు**

1 కమల్ల శ్రీనివాస్ తండ్రి రాములు, నివాసం చేర్యాల పట్టణం
2 కూరపాటి శివప్రసాద్ తండ్రి రాజన్న, గ్రామం రామవరం మండలం అక్కన్నపేట
3 నర్ర చంద్రబాబు తండ్రి నర్సయ్య, నివాసం చేర్యాల
4 ఎల్ల నవీన్ కుమార్ తండ్రి అంజయ్య, నివాసం చేర్యాల

చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ చేర్యాల పట్టణం చెరువు సమీపంలో పై నిందితులు కలసి ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 76,400 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లో, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పై నిందితులు పై నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుంది మరికొంతమంది నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఐపీఎల్ బెట్టింగ్ గ్యాంబ్లింగ్ పేకాట తదితర చట్ట వ్యతిరేకత కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో గాని పట్టణంలో కానీ ఎవరైనా పేకాట గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా చేర్యాల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. చేర్యాల ప్రొఫెషనల్ ఎస్ఐ సమత హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండే సూర్యునితో జాగ్రత్తగా ఉండండి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బ్రాహ్మణగూడ గ్రామంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం హాజరైన అనంతరం సూర్యుని మండే ఎండ వడదెబ్బ పై వివిధ కళారూపాలలో కళా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. తీవ్ర ఎండలు వడగాల్పులతో వడదెబ్బ తగిలి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని, తద్వారా తలనొప్పితో పాటు నోరు ఆరిపోయి, శరీరం అకస్మారక స్థితికి వెళ్ళే ప్రమాదం ఉంటుందని కళాకారులు తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా ఉండడానికి మంచినీళ్లు తరచుగా తాగుతూ ఉండాలని, అనవసరంగా బయటికి పోకూడదని, ఒకవేళ ఎండలో వెళ్లినచో తలపై గొడుగు లేదా రుమాలు, టవాల్ వంటివి వేసుకోవాలని, ఎండ ఉన్నప్పుడు దూరపు ప్రయాణాలు పెట్టుకోకూడదని పాటల ద్వారా గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు కళాకారులు ఆయిదాల సునీల్, నీరుడు దుర్గేష్, డి రమేష్, ఎస్ మల్లేష్, ఇ విలేష్, బి నవీన్ కుమార్ , పి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చేతిలో మన దేశ భవిష్యత్తు దాగి ఉంది

- **చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉంది**
- **తొలి ఒడి అమ్మ ఒడి. మలిఒడి అంగన్వాడి బడి**
- **అంగన్వాడి సెంటర్స్ లలో క్రమశిక్షణ ఉన్నత విలువలు కలిగిన విద్య మీ సొంతం**
- **ఎడ్యుకేషన్ వాలంటరీ కార్యక్రమంలో టెక్ ఎఫ్ఎంసి ఇంటర్నేషనల్ ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ వారి సేవలు అభినందనీయం మంత్రి సీతక్క**

**మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ :** మనోహరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్లో ప్రీ ప్రైమరీ యాన్యువల్ డే గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం చిన్నపిల్లలకు క్రమశిక్షణ నైతిక విలువలు, కూడిన విద్యా బోధన అంగన్వాడి సెంటర్స్ తోనే సాధ్యపడుతుందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలిపారు. మనోరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ శర్మని సభలో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు ,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, డి డబ్ల్యుఓ హైమావతి, ఎలక్షన్ రెడ్డి జెడి విశా లాక్షి, సంబంధిత ఐసిడిఎస్ సిడిపివోలు, అంగన్వాడి టీచర్లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాలు, చార్టర్లను పరిశీలించారు. అనంతరం టేక్నిప్ ఎఫ్ఎంసీ ఇండియా సంస్థ స్పాన్సర్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లును, మెమోంటోలను మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చుకొని అంగన్వాడీలను మరింత ప్రోత్సహించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అందరికీ స్పాన్సర్షిప్ తో ముందుకు వచ్చిన టెక్ ఎఫ్ఎంసి (ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ) అభినందనలు తెలిపారు. పిల్లల సృజనాత్మకత, వెలికి తీసి వారి ప్రతిభా పాట వాళ్లకు పదును బెట్టి తయారుచేసిన ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుంది మంత్రి సీతక్క తెలిపారు. పిల్లలకు ఆడుతూ, పాడుతూ పిల్లల విద్యా బోధన పిల్లలు అంతర్ సౌందర్యం బాహ్య సౌందర్యం కలిగి ఉండటం గొప్ప విశేషం మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు చిన్నప్పటినుండి క్రమశిక్షణ ఉన్నత విలువలు గలన విద్యాబోధన అందించాలన్నారు. పిల్లలను అంగన్వాడీలలో చేర్పించండని, వారికి కార్పోరేట్ ప్రీ స్కూల్లకు దీటుగా తమ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా చదువు చెప్పించడానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో 57 రకాల ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీల కోసం బెంచీలు, అవసరమైన పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా చిన్నారులకు అవసరమైన పోషకాహారం కోసం సైంటిస్ట్ల చేత బాలంమృతం తయారు చేయిస్తున్నాం అన్నారు. అంతే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణ తదితర వాటిని కల్పిస్తున్నారు. తమ ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్స్ లలో పిల్లలను క్రమశిక్షణ నేర్పిస్తూ నాణ్యమైన పోషకాహారం అందిస్తూ అన్ని రంగాలలో వారు అద్భుతంగా రానిస్తుంటే ఆనందం వెలకట్టలేదని చెప్పారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలో రూపుదిద్దుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్స్కు గతంలో ఎన్నడు లేని విధంగా నెల రోజులు సెలవులు మంజూరు చేశామని వారికున్న డిమాండ్ల సాధనకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు. పిల్లలు శారీరక ఎదుగుదల మానసిక పరివర్తత నైతిక విలువలతో సత్ప్రవర్తన గలిగిన వారీగా తీర్చిదిద్దాలని తెలిపారు. బాలామృతం అధిక పోషక విలువలతో కూడిన వాటిని అందించడానికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంత్రివర్యులకు పూల బొకేతో స్వాగతం పలికారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం -గుణాత్మక విద్య , ప్రీ ప్రైమరీ యాక్టివిటీ సమర్థవంతంగా అమలు అవ్వాలని అంగన్వాడి సెంటర్స్ లలో మంచి టీచింగ్ చిన్న పిల్లలకు టేబుల్స్ లెర్నింగ్ నెంబర్స్ ఆల్ఫాబెట్స్ ఇవన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ టీచర్స్ కు ఒక మంచి కార్యక్రమాన్ని వారికి ఇస్తున్నామని టెన్త్ పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు . పోషకాహార రహిత అంగన్వాడి సెంటర్ల గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున అంగన్వాడీ టీచర్స్ కు ఎఫ్ఎంసీ టెక్ వాలంటీర్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







